# నమస్తే తెలంగాణ
## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్


శుక్రవారం 16 ఆగస్టు 2024
MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD


సహకార సంఘాలకు చెక్కు అందిస్తున్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, కలెక్టర్ కుమార్ దీపక్


బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ


పంచాయితీరాజ్ జడ్పీ సీఈవో గణపతి


జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.హరీశ్ చంద్రారెడ్డి


పీవో అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్


లక్షెటిపేట సీఐ నరేందర్


సీఐ సుధాకర్


లక్షెట్టిపేట ఏవో ప్రభాకర్


యూనిట్ అధికారి నాందేవ్


డీఎంహెచ్‌వో డిప్యూటీ సీఎస్ డా.ఎస్.అనిత


ఎక్సైజ్ సీనియర్ అసిస్టెంట్ తిరుపతి


ఫారెస్ట్ కార్యాలయ సూపరింటెండెంట్ పొన్నం మల్లయ్య


రవాణ శాఖ అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ ఖాసిం సాహెద్


మంచిర్యాల : విద్యుత్ శాఖ శకటం


మంచిర్యాలలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, చిన్నయ్య


జాతీయ జెండా ఎగరేస్తున్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

# అంబరాన్నంటిన త్రివర్ణ సంబురం

- ఊరూరా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఆసిఫాబాద్‌లో రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మంచిర్యాలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ జాతీయ జెండాల ఆవిష్కరణ
- హాజరైన ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఎస్పీ, ఉన్నతాధికారులు
- ఆకట్టుకున్న శకటాలు, స్టాళ్లు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



ఆసిఫాబాద్ టౌన్/నస్పూర్, ఆగస్టు 15 : ఊరూరా త్రివర్ణ సంబురాలు అంబరాన్నంటాయి. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా గురువారం ఉదయం జయజయ నినాదాల నడుమ మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఆయాచోట్ల ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాల్వాయి హరీశ్‌బాబు, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్, కలెక్టర్లు వెంకటేశ్ ధోత్రే, కుమార్ దీపక్, అదనపు కలెక్టర్లు వేణు, దీపక్ తివారీ, మోతీలాల్, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, డీఎస్పీ సదయ్య, డీసీపీ భాస్కర్, మంచిర్యాల బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన శకటాలు, స్టాళ్లు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ప్రభుత్వ ఆస్తులను పంపిణీ చేసి.. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.


జాతీయ జెండాతో విద్యార్థిని


విద్యార్థినుల నృత్య ప్రదర్శన


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

## జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలి

- రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అమరవీరుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందని, భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆశించిన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఇక్కడి ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా దక్కిన అపురూప కానుకే కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ట్రాన్స్‌జెండర్లు, మహిళలు పైసా ఖర్చులేకుండా ప్రయాణం చేస్తున్నారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 54,62,705 మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని చెప్పారు. రూ. 500లకే వంటగ్యాస్ అందిస్తున్నామని, జిల్లాలో 74,849 మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. గృహ జ్యోతి పథకం కింద జిల్లాలో 69,377 మందికి మేలు జరుగుతుందని తెలిపారు. అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణానికి రూ. 41 కోట్ల 63 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు. గుండి వంతెన నిర్మాణానికి రూ. 12 కోట్ల 18 లక్షలు మంజూరు కాగా, ఇప్పటి వరకు పనుల కోసం రూ.3 కోట్ల 91 లక్షలు ఖర్చు చేశామన్నారు. జిల్లా కేంద్రంలో 330 పడకల దవాఖాన నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.


కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

## సంక్షేమ ఫలాలు అందేలా కృషి

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

అర్హులందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించేందుకు యంత్రాంగం అహర్నిషలు కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ పేర్కొన్నారు. నస్పూర్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు దక్కాలనే లక్ష్యంతో సర్కారు ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నదన్నారు. మహాలక్ష్మి పథకంలో జిల్లాలో ఇప్పటి వరకు 86.32 లక్షల మంది మహిళలు ప్రయాణించారని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో 2,58,213 దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారని, క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలిస్తూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద కుటుంబాల కోసం యేటా రూ. 10 లక్షల వరకు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 9,382 మంది శస్త్రచికిత్సలు చేసుకోగా, రూ. 18.55 కోట్ల విలువైన వైద్యం అందించినట్లు చెప్పారు. గృహజ్యోతి పథకం కింద మార్చి నుంచి జూలై వరకు రూ. 19.17 కోట్ల రాయితీ ఇచ్చినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో జిల్లాలోని 478 ప్రభుత్వ పాఠశాలలల్లో తాగునీరు సౌకర్యం కల్పించడంతో పాటు మూత్రశాలలు తదితర మరమ్మతులు చేపట్టారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద రూ. 5 లక్షల ఆర్థిక సాయమందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో 80,193 మంది రైతులను రైతుబీమా ప్రయోజనం కింద చేర్చినట్లు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ పథకం మొదటి విడుతలో 28,392 మంది రైతులకు రూ. 150 కోట్లు, రెండో విడుతలో 14,365 మంది రైతులకు రూ. 139 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.


### ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందనలు


శ్రీ డి. తోటాజి, పర్యవేక్షకులు, జడ్పీ ఆఫీస్, కుమ్రంభీం ఆసిఫాబాద్


శ్రీ జె. తిరుపతి, ఆఫీస్ సబార్డినేట్, జడ్పీ ఆఫీస్, కుమ్రంభీం ఆసిఫాబాద్

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అత్యుత్తమ సేవలు అందించి స్వాతంత్ర్య దినోత్సవం రోజున శ్రీ బండ ప్రకాశ్, డిప్యూటీ చైర్మన్, తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే శ్రీ పాల్వాయి హరీష్‌బాబు, జిల్లా కలెక్టర్ గార్ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం పొందిన
శ్రీ డి. తోటాజి, పర్యవేక్షకులు, జడ్పీ ఆఫీస్, కుమ్రంభీం ఆసిఫాబాద్
శ్రీ జె. తిరుపతి, ఆఫీస్ సబార్డినేట్, జడ్పీ ఆఫీస్, కుమ్రంభీం ఆసిఫాబాద్
గార్లకు మా హృదయ పూర్వక మా హార్దిక శుభాకాంక్షలు

R. లక్ష్మీనారాయణ CEO
K. చంద్రశేఖర్ A.O, DRDA, ASF
N. ముత్తన్న పర్యవేక్షకులు
CH. లక్ష్మణాచార్యులు సీనియర్ సహాయకులు
సీనియర్ సహాయకులు
సీనియర్ సహాయకులు
జూనియర్ సహాయకులు
N. గిరిధర్ జూనియర్ సహాయకులు
జూనియర్ సహాయకులు
జూనియర్ సహాయకులు
జూనియర్ సహాయకులు
Y. భాగ్యలక్ష్మి జూనియర్ సహాయకులు
ఆఫీస్ సబార్డినేటర్


# స్టాళ్లు అమ్ముకున్నరు.. మా నోట్లో మట్టికొట్టిన్రు..

- బెల్లంపల్లిలో వ్యాపారుల ఆగ్రహం.. ఆందోళన
- డ్రా పద్ధతిని నిలిపివేయాలని డిమాండ్
- కలెక్టర్, ఎమ్మెల్యేతో వాగ్వాదం
- ఉద్రిక్తల నడుమ ప్రక్రియ ముగింపు


కలెక్టర్‌తో వాగ్వాదానికి దిగిన వ్యాపారులు


వ్యాపారులను అడ్డుకుంటున్న పోలీసులు

బెల్లంపల్లి, ఆగస్టు 15 : 'బెల్లంపల్లి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయంలో స్టాళ్లను అనర్హులకు రూ.20 వేల చొప్పున అమ్ముకున్నరు. మా నోట్లనేమో మట్టికొట్టిన్రు..' అంటూ వ్యాపారులు ఆగ్రహం చేశారు. గురువారం స్థానిక పద్మశాలీ భవన్‌లో కలెక్టర్ కుమార్‌దీపక్, ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైరపర్సన్ జక్కుల శ్వేత ఆధ్వర్యంలో 54 మందికి స్టాళ్ల కేటాయింపు, లక్కీ డ్రాలో మిగతా 54 మందికి ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ముందుగా సీనియార్టీ ప్రకారం 54 మంది లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి, వరుస క్రమంలో వారితో సంతకాలు చేయించుకున్నారు. మిగతా 54 స్టాళ్లకుగాను నిర్వహించిన లక్కీడ్రాలో అనర్హులకు కేటాయించారని పెద్ద ఎత్తున కూరగాయాల వ్యాపారులు ఆందోళన చేపట్టారు. ఎప్పుడు కూడా మార్కెట్ రాని వాళ్లు, కంకులు విక్రయించే వాళ్లు, కరోనా సమయంలో కూరగాయలు విక్రయించిన వారిని జాబితాలో ఎందుకు చేర్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రా పద్ధతిని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఓ వైపు పోలీసులు వారిని అడ్డుకుంటుండగా.. మరింత రెచ్చిపోయి ముందుకు రావడానికి యత్నించారు. ఒకానొక దశలో ఉద్రికత్త వాతావరణం నెలకొంది. కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే గడ్డం వినోద్, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతుండగా గొడవకు దిగారు. కేవలం రెండు, మూడేళ్లు విక్రయించిన వారికి స్టాళ్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. కొందరు నాయకులు వ్యాపారస్తుల దగ్గర డబ్బులు వసూలు చేసి సీనియార్టీ లేకున్నా స్టాళ్లను కేటాయించారని మండిపడ్డారు. స్టాళ్లు దక్కించుకున్న మరికొంతమంది లబ్ధిదారులు తామంతా నెలసరి అద్దె చెల్లించలేమని, తమకు ఉచితంగా ఇవ్వాలని గొడవకు దిగారు. నిర్మాణం కాకముందు తాము ఉచితంగానే వ్యాపారులు చేసుకున్నామని, తమ దుకాణాలకు డబ్బులు చెల్లించడమేమిటని ప్రశ్నించారు. ఆందోళనలు, గందరగోళం నడుమ చివరకు కార్యక్రమాన్ని ముగించేశారు. కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ స్టాళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియపై ఎవరూ కూడా సందేహించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. స్టాళ్లు రాని వారు కూడా తర్వాత సంప్రదిస్తే వారికి న్యాయం చేస్తామని సూచించారు. సీనియార్టీకి సంబంధించిన ఆధారాలు ఉంటే తీసుకురావాలని తెలిపారు.

### కలెక్టర్‌తో వాగ్వాదం

కార్యక్రమం ముగింపు అనంతరం కలెక్టర్ వెళ్తుండగా ఆయనతో వ్యాపారులు వాగ్వాదానికి దిగారు. ఇష్టానుసారం స్టాళ్లను కేటాయించి 30 ఏండ్లనుంచి వ్యాపారం చేసుకుంటున్న తమ నోట్లో మట్టి కొట్టారని కొంత మంది వ్యాపారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ సముదాయించే ప్రయత్నం చేసినా వారు ససేమిరా అనడంతో ఒక్కసారిగా ఆయన సహనం కోల్పోయారు. వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆధారాలుంటే చూపించాలని సూచించారు. దీంతో తమ సీనియార్టీకి సంబంధించిన పత్రాలను వ్యాపారస్తులు చూపిస్తున్న క్రమంలో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

### పోలీస్ పహారాలో ఎంపిక ప్రక్రియ

లబ్ధిదారుల జాబితా, లక్కీడ్రా ద్వారా ఎంపిక ప్రక్రియ ఆద్యాంతం పోలీసు పహారాలో కొనసాగింది. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, సీఐలు దేవయ్య, కుమారస్వామి, అఫ్జలుద్దీన్, ఎస్ఐల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పద్మశాలీ భవన్ ప్రవేశద్వారం ముందు కేవలం జాబితాలో ఉన్న లబ్ధిదారులను మాత్రమే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి లోపలికి అనుమతించారు. ఇతరులను ఎవరినీ కూడా లోనికి రానివ్వలేదు. వ్యాపారస్తులు ఆందోళన చేస్తున్న క్రమంలో పోలీసులు ఎప్పటికప్పుడు వారిని అడ్డుకున్నారు.


- జన్మదిన శుభాకాంక్షలు
- పొలిటికల్
- స్వదేశాగమనం
- లీగల్ ప్రకటనలు
- క్లాసిఫైడ్స్
- పదవీ విరమణ
- ప్రారంభోత్సవం
- శ్రద్ధాంజలి
- సినిమా
- వివాహ మహోత్సవం
- షష్టిపూర్తి మహోత్సవం మరియు
- అన్ని శుభకార్యాలు

నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం.. మన పత్రిక...

నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి..



ప్రకటనల విభాగం...
సెల్: 9182 777 571
మంచిర్యాల జిల్లా : 9182 777 676
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా : 9182 777 679